

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులతో సైబరాబాద్ సీపీ అవినాష్ మంతి తదితరులు

ఉద్యోగ విరమణ చేసిన పోలీసులకు ఘనంగా వీడ్కోలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ పోలీసు ఉద్యోగులు విధి నిర్వహణలో గడించిన అనుభవం వృథా కాకుండా సమాజ హితానికి తోడ్పడాలని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. కమిషనరేట్ పరిధిలో శనివారం పదవీ విరమణ పొందిన 12 మంది అధికారులను కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు అధికారులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులతో రిటైర్డ్ జీవితం ఆనందంగా గడపాలని కోరుకున్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు సిబ్బందిని క్రైం డీసీపీ అరవింద్‌బాబు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): డిసెంబర్ 14న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్‌పర్సన్ రేణుక యార అన్నారు. శనివారం సిటీ సివిల్‌కోర్టులోని తన చాంబర్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ లోక్‌అదాలత్‌లో మోటార్ వెహికల్ యాక్సిడెంట్, సివిల్, ఇతర కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాజీ మార్గం ద్వారా తమ కేసులను కక్షిదారులు పరిష్కారం చేసుకోవాలని జడ్జి సూచించారు.

నేడు పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మాలల సింహగర్జన సభ సందర్భంగా ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు ఉంటాయని సిటీ ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 8 గంటల వరకు పలు రహదారుల్లో దారి మళ్లింపులు ఉంటాయని, వాహనదారులు ప్రత్నామ్నాయ మార్గాల ద్వారా, పోలీసులు సూచించిన మళ్లింపుల ద్వారా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ మళ్లింపులు ఉండే ప్రాంతాలు..

పంజాగుట్ట-గ్రీన్‌ల్యాండ్స్ నుంచి బేగంపేట, సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్ వైపు వెళ్లే దారిలో అత్యధిక ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంటుంది. అలాగే టివోలీ ఎక్స్‌రోడ్ నుంచి ప్లాజా ఎక్స్‌రోడ్డు వరకు రోడ్డును క్లోజ్ చేస్తారు. చిలకలగూడ ఎక్స్‌రోడ్డు, ఆలుగడ్డ బావి ఎక్స్‌రోడ్డు, సంగీత్ ఎక్స్‌రోడ్డు, వైఎంసీఏ ఎక్స్‌రోడ్డు, ప్యాట్నీ ఎక్స్‌రోడ్డు, ఎస్‌బీహెచ్ ఎక్స్‌రోడ్డు, ప్లాజా, సీటీవో జంక్షన్, బ్రూక్ బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్ ఉపాకార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, త్రిముల్ ఘెరీ ఎక్స్‌రోడ్డు, తాడ్‌బండ్ ఎక్స్‌రోడ్డు, సెంటర్ పాయింట్, డైమండ్ పాయింట్, బోయిన్‌పల్లి ఎక్స్‌రోడ్డు, రసూల్‌పురా బేగంపేట, ప్యారడైజ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని అడిషనల్ సీపీ తెలిపారు.

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నియామకాలు చేయాలి

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి అన్ని శాఖల అధికారులు నియామకాలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ .వెంకటాచారి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలలో టీజీపీఎస్సీ గ్రూప్-4 ద్వారా నూతనంగా జిల్లాలో ఎంపికైన అభ్యర్థుల నియామకాలపై శాఖల వారీగా సమీక్షించారు. జిల్లాలో వివిధశాఖలలో గల 1059 జూనియర్ అసిస్టెంట్, ఇతర పోస్టులకు అభ్యర్థులు వివిధ పోస్టులకు ఎంపికయ్యారని, వారికి డిసెంబరు 4న సీఎం చేతులమీదుగా పెద్దపల్లి జిల్లాలో ఉద్యోగ నియామక పత్రాలు అందచేస్తామన్నారు. ఉద్యోగ నియామక పత్రాల సిద్ధంతో పాటు అభ్యర్థులకు ముందస్తు సమాచారం అందించాలన్నారు.

హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో అధికారుల తనిఖీలు

- నిబంధనలు పాటించని వారికి నోటీసులు



హోటల్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల వద్ద తనిఖీలు చేస్తున్న జీహెచ్‌ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారులు శనివారం హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లతో పాటు బేకరీల్లో నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రతపై తనిఖీలు నిర్వహించారు. చాదర్‌ఘాట్, మలక్‌పేట, గాంధీనగర్ ప్రాంతాల్లో హోటళ్లు, బేకరీ, ఫాస్ట్‌సెంటర్లలో నిబంధనలు పాటించని వారికి నోటీసులు జారీచేశారు. చాదర్‌ఘాట్‌లో సవేరా హోటల్‌లో అపరిశుభ్రమైన ఫ్లోరింగ్, మలక్‌పేటలో కోహిర్స్ అల్లం వెల్లుల్లి యూనిట్‌లో లేబుల్ లేని ప్యాకెట్లు గుర్తించారు. సలీంనగర్‌లో ఓ బేకరిలో కేకులపై వాడే పేస్టీల తయారీ తేదీలు, వినియోగ తేదీలను ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. చిక్కడపల్లి ప్రజ్ఞాభవన్ హాస్టల్‌లో అపరిశుభ్రంగా ఉన్న భోజన ప్రాంతం, అశోక్‌నగర్‌లో స్పైసీ నూడిల్ హౌస్, గాంధీనగర్‌లో మసాలాల్లో రంగులు, మహదేవ్ ఫుడ్‌కోర్టులో గడువు ముగిసిన మసాలాలు, సింథటిక్ రంగులు గుర్తించిన అధికారులు వారికి నోటీసులు జారీచేశారు. నిర్వాహకులు విధిగా నిబంధనలు పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎస్సీ వర్గీకరణకు అనుకూల చర్యలపై హర్షం

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకోవడంపై మాదిగ, ఎస్సీ ఉపకులాల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. వర్గీకరణ తీర్పును స్వాగతించిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆయా సంఘాలన్నీ కృతజ్ఞతలు తెలిపాయి. ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సర్వీస్ కమిషన్ మెంబర్, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్, రెండు వైస్ చాన్స్‌లర్ పదవులు, విద్యా కమిషన్ సలహామండలి సభ్యులుగా తమ కులాల వారికి అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక కార్యదర్శి కృపాకర్ మాదిగ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తున్న అసాంఘిక శక్తులను కట్టడి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

డీసీకి ఘనంగా వీడ్కోలు



డీసీ దంపతులను గజమాలతో సత్కరిస్తున్న జోనల్ కమిషనర్, ఉద్యోగులు

కేపీహెచ్‌బీకాలనీ/ హైదర్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యో తి): ఉద్యోగుల చేత పని చేయించుకోవడం, చేసిన పనిని ఉన్నతాధికారులకు ప్రజంటేషన్ ఇవ్వడంలో కూకట్‌పల్లి డీసీ హరిక్రిష్ణయ్య విజయం సాధించారన్నారు. అప్పగించిన పని ఏదైనా సరే చిరునవ్వుతో స్వీకరించి సకాలంలో పూర్తిచేసేలా చూడడం, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతనం పనిచేస్తూ ప్రశంసలు అందుకోవడం ఆయనకే సాధ్యమైందన్నారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ హరి క్రిష్ణయ్య పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఆరోగ్య ప్రదాయిని.. కొబ్బరిబొండం

- అధిక దిగుబడి.. దిగివస్తున్న ధరలు
- ఒకప్పుడు రూ. 60, ఇప్పుడు రూ.30
- కొన్ని రోజుల క్రితం బాటిల్ రూ.150, ప్రస్తుతం రూ. 80



జేఎన్‌టీయూ రోడ్డులోని బస్టాపు వద్ద కొబ్బరి బొండం తాగుతున్న యువకుడు

ఓల్డుబోయినపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కొబ్బరిబొండం ధరలు దిగి వస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం రూ. 60 నుంచి రూ.70 పలికిన బొండం ఇపుడు సగానికి సగం పడి పోయింది. బాటిల్ కొబ్బరి నీళ్ళు కొన్ని రోజుల క్రితం రూ.150 ఉండగా ఇప్పుడు రూ.80కి దిగొచ్చింది. చలికాలం కావడంతో పాటు ఎండ తీవ్రత ఎక్కువగా లేక పోవడం, పొరుగు రాష్ట్రాల నుంచి కొబ్బరి బొండాల దిగుబడి ఎక్కువగా ఉండడంతో నగరంలో ఎక్కడ చూసిన కొబ్బరిబొండాలే దర్శనమిస్తున్నాయి. కొందరు వాటర్ బాటిల్లు కొనుక్కొని తాగుతుంటే.. ఉద్యోగ రీత్యా బయట తిరుగుతున్న వారు కొబ్బరి నీళ్ల తాగేందుకు ఇష్ట పడుతున్నారు. మరికొందరు కాలంతో సంబంధం లేకుండా బొండంలో ఉండే ఔషధ గుణాలు తెలిసి నిత్యం తాగుతున్నారు.

కొబ్బరి బొండంలో ఔషధగుణాలివే

కొబ్బరిబొండంలో పోషక విలువలు అధికంగా ఉంటాయి. ఇందులో కల్తిలేని బాక్టీరియా రహిత నీరు రోగ నిరోధక శక్తిని పెంచుతోంది. కొబ్బరి నీటిలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ అధికంగా ఉండడంతో శరీరంలో నీటి శాతం తక్కువ ఉన్న వారు తాగితే వారంలో నీటి శాతం 1.5 నుంచి 5.5% పెరుగుతోంది. దీనిలో పొటాషియం, సోడియం కాల్షియం పాస్పరస్ క్లోరైడ్ లాంటి ఖనిజాలు ఉన్నాయి. ఆర్జినైన్, అలైన్, సస్టైన్ సెరిస్ తదితర ప్రొటీన్లు కూడా ఉన్నాయి. ఆవు పాలల్లో లభించే ప్రొటీన్ల కంటే కొబ్బరి నీటిలో ఎక్కువగా ఉండడం గమనార్హం. మూత్ర పిండాల్లో రాల్లు ఉన్న వారు విసర్జన సమస్యలు ఉన్న వారు కొబ్బరి నీరు తాగడం మంచిది. గర్బిణులకు కొబ్బరి నీళ్ల మరింత ప్రయోజనకరం.



మూసాపేట్ వెళ్లే దారిలో కొబ్బరిబొండం దుకాణంవద్ద రద్దీ

100 గ్రాముల కొబ్బరి నీటిలో ఉన్న పోషకాలు

100 గ్రాముల కొబ్బరి నీటిలో 16.7 క్యాలరీల శక్తి ఉంటుంది. లేతకొబ్బరి నీటితో ఆస్కారిక్ యాసిడ్, బి గ్రూపు విటమిన్లు అధికంగా ఉంటాయి. శరీరంలో లవణాల శాతం పెంచే బొండం చిన్న పిల్లలకు మంచి పోషకాహారం కొబ్బరి బొండంలో 95.5% నీరు, 0.05%, నైట్రోజన్, 0.56 ఫాస్పెట్ యాసిడ్, 0.25% పొటాష్, 0.69% కాల్షియం ఆక్సైడ్ 0.59% మెగ్నిషియం ఆక్సైడ్ ఉంటాయి. కొబ్బరి నీటిని నేరుగా ముఖంపై చల్లుకుంటే చర్మ సౌందర్యం పెపొందుతుంది.

వ్యాపారులకు ఊరట

ఇంత కాలం బొండం రేటు ఎక్కువగా ఉండడంతో గిరాకీ లేక ఇబ్బంది పడిన కొబ్బరిబొండంల వ్యాపారులకు ఊరట లభిస్తోంది. నగరానికి బొండాలు పెద్ద మొత్తంలో దిగుబడి కావడంతో బొండాలకు మరింత గిరాకీ పెరిగే అవకాశం ఉండొచ్చని బోండాల వ్యాపారులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

గిరాకీ ఎప్పుడైనా ఉంటుంది

కొబ్బరిబొండాలకు ఎప్పటికీ గిరాకి ఉంటుంది. కొన్ని రోజులు కొబ్బరి బోండాల రేటు ఎక్కువగా ఉన్నా కూడా ప్రజలు తాగుతున్నారు. కొందరు రోజూ బోండాం తాగి వెళ్తుంటారు.

- రమేష్, కొబ్బరి బొండాల వ్యాపారి, చింతల్



కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.43, వంకాయ రూ.35, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.38, కాకర కాయ రూ.26, బీరకాయ రూ.45, క్యాబేజీ రూ.31, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.47, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.35, చిక్కుడు కాయ రూ.58, గోరు చిక్కుడు రూ.28, బీట్ రూట్ రూ.43, క్యాప్సికం రూ.55, ఆలుగడ్డ రూ.38, కీర రూ.26, దోసకాయ రూ.27, సొర కాయ రూ.20, పొట్లకాయ రూ.23, కంద రూ.50, ఉల్లిపొరక రూ.65, ఉల్లిగడ్డ రూ.54, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.20-24, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.45, పల్లికాయ రూ.70, లోబా రూ.45, ఆ కాకరకాయ రూ.100. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

రెగ్యులర్ వీసీనా.. మళ్లీ ఇన్‌-చార్జేనా!

- టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా నియామకంతో జేఎన్‌టీయూలో ఊహాగానాలు



జేఎన్‌టీయూ పరిపాలన భవనం

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూకు ఆర్నెల్లుగా రెగ్యులర్ వైస్‌చాన్స్‌లర్ లేరు. గత మే 22 నుంచి యూనివర్సిటీకి ఇన్‌చార్జి వీసీగా వ్యవహరిస్తున్న ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశంను ప్రభుత్వం తాజాగా టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించింది. దీంతో ఖాళీ అవుతున్న వైస్‌చాన్స్‌లర్ పోస్టులో ఎవర్ని నియమిస్తారనే అంశంపై యూనివర్సిటీ వర్గాల్లో మళ్లీ చర్చ మొదలైంది. ఆర్నెల్లకు పైగా వైస్‌చాన్స్‌లర్ పోస్టు ఖాళీగా ఉండడంతో యూనివర్సిటీ అభివృద్ధి కుంటుపడుతోందని విద్యార్థి సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు ఇన్‌చార్జి వీసీగా 200రోజుల పాటు వ్యవహరించిన ఐఏఎస్ అధికారి యూనివర్సిటీకి పట్టుమని 10సార్లు కూడా రాకపోవడంతో వందల సంఖ్యలో ఫైళ్లు నెలల తరబడి పెండింగ్‌లోనే ఉండిపోయాయి. కీలకమైన నిర్ణయాలపై సమాలోచనలు జరగకపోవడం, అత్యవసరంగా తీసుకోవాల్సిన నిర్ణయాల్లో ఎడతెగని జాప్యం నెలకొనడంతో యూనివర్సిటీ తిరోగమన బాట పట్టింది. యూనివర్సిటీపై ఇన్‌చార్జి వీసీ అంతగా ఫోకస్ పెట్టకపోవడంతో కిందిస్థాయి అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారు. ఈ విషయమై ప్రభుత్వ పెద్దలకు ఫిర్యాదులు అందడంతో జేఎన్‌టీయూకు ఇన్‌చార్జి వీసీగా ఉన్న ఐఏఎస్ అధికారిని ఆ బాధ్యతల నుంచి తప్పించినట్టు తెలుస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం జేఎన్‌టీయూకు రెగ్యులర్ వీసీని నియమిస్తుందా లేక మరొక ఐఏఎస్ అధికారికే ఇన్‌చార్జి వీసీగా బాధ్యతలు అప్పగిస్తుందా అని అటు విద్యార్థుల్లోనూ ఇటు అధికార వర్గాల్లోనూ మీ మాంస నెలకొంది. ఇదిలా ఉంటే.. గతంలో సు మారు రెండేళ్ల పాటు ఇన్‌చార్జి వీసీగా పనిచేసిన ఓ మహిళా ఐఏఎస్ అధికారికే మరలా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్టు పుకార్లు షికా రు చేస్తున్నాయి. మరోవైపు యూనివర్సిటీలో సుదీర్ఘకాలం పాటు వివిధ హోదాల్లో పనిచేసి, ప్రస్తుతం ఒక ఎస్ఐటీకి డైరెక్టర్‌గా వ్యవహరిస్తు న్న ఆచార్యుడిని త్వరలోనే జేఎన్‌టీయూకు రెగ్యులర్ వైస్‌చాన్స్‌లర్‌గా నియమిస్తారనే ప్రచారం జోరుగా వినిపిస్తోంది. జేఎన్‌టీయూకు రెగ్యులర్ వీసీని నియమించే అంశంపై ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, ఆధ్యాపక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

రేపు జేఎన్‌టీయూలో గోల్డెన్ జూబ్లీ భవనం ప్రారంభం

- సీఎంతో ప్రారంభించేలా వర్సిటీలో ఏర్పాట్లు



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న గోల్డెన్ జూబ్లీ భవనం

హైదరాబాద్ సిటీ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో రూ.50కోట్లతో నిర్మించిన గోల్డెన్ జూబ్లీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు యూనివర్సిటీ ఉన్నతాధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వాస్తవానికి గత మే నెలలోనే ఈ భవనాన్ని ప్రారంభించాల్సి ఉండగా సాధారణ ఎన్నికల కోడ్, ఆపై ప్రోటోకాల్ సమస్యలు ఉత్పన్నం కావడంతో ప్రారంభోత్సవం పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. డిసెంబరు 2న బాచుపల్లిలో తెలుగు విశ్వవిద్యాలయం నూతన ప్రాంగణాన్ని ప్రారంభించేందుకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, పనిలోపనిగా జేఎన్‌టీయూలో నిర్మించిన గోల్డెన్ జూబ్లీ భవనాన్ని స్వయంగా లేదా వర్చువల్‌గా ప్రారంభించే అవకాశం ఉందని గతవారం వర్సిటీ డైరెక్టర్లతో జరిగిన సమావేశంలో ఇన్‌చార్జ్ వీసీ బుర్రా వెంకటేశం చెప్పారు. ఇన్‌చార్జి వీసీ ఆదేశాల మేరకు భవన ప్రారంభోత్సవానికి సీఎం నేరుగా వర్సిటీకి వచ్చి ప్రారంభించినా లేదా తెలుగు యూనివర్సిటీ నుంచి వర్చువల్‌గా జేఎన్‌టీయూలోని భవనాన్ని ప్రారంభించేందుకు వీలుగా వర్సిటీ ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతోకాలంగా వాయిదా పడుతున్న గోల్డెన్ జూబ్లీ భవన ప్రారంభోత్సవానికి ఎట్టకేలకు సీఎం అంగీకరించడంతో యూనివర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆకట్టుకున్న నృత్యకళా ప్రదర్శన



వేడుకలను ప్రారంభిస్తున్న అతిథులు



నృత్య ప్రదర్శనలో కళాకారులు

మోతీనగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో శనివా రం ఆరు రకాల నృత్య కళా వేడుకలతో నాట్య తోరణం కార్యక్రమం ఘనంగా జరిగింది. అమిత కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో భరతనాట్యం, కూచిపూడి, మోహినీ అట్టం, కథక్, ఒడిస్సీ, ఆంధ్రనాట్యం వంటి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకే వేదికపై ఆరు రకాల ప్రముఖ నృత్య ప్రదర్శనలను తిలకించడం గొప్ప అనుభూతి అన్నారు. పద్మశ్రీ పద్మజారెడ్డి, పద్మశ్రీ ఉమామహేశ్వరి, మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్, మాజీ ఆదాయ పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ వీవీ రావు, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి టీవీ నరసింహారావు, కోటి సూర్యప్రభ, శిల్పారెడ్డి, మాదాల రవి, ఆశ్రిత తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.

పైపులైన్ పనుల పరిశీలన



పైపులైను పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సాయిప్రశాంత్‌నగర్ ఫేజ్-2 కాలనీలో సొంత ఖర్చులతో నిర్మిస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను అధికారులు, కాలనీ వాసులతో కలిసి శనివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు గమనించి సొంత ఖర్చులతో డ్రైనేజీ లైన్ వేయిస్తున్నామని త్వరలోనే పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమం లో కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా సహస్ర దీపాలంకరణ



కార్యక్రమంలో కార్పొరేటర్లు, భక్తులు

హైదర్‌నగర్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో యలమంచిలి రాధాకృష్ణ, ఝాన్సీలక్ష్మీ దంపతులు కైంకర్యం కానుక అందించారు. అనంతరం వేదపండితులు ఆధ్వర్యంలో సహస్ర దీపాలంకరణ, కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, రోజా రంగారావు, మాజీ కార్పొరేటర్ రంగారావు, స్థానికులు తులసీరావు, సూర్యారావు, యాదగిరిరావు, ఆంజనేయులు, అశోక్, భక్తులు పాల్గొన్నారు.

యూత్ డే పోస్టర్ ఆవిష్కరణ



బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో డిసెంబర్ 3న నిర్వహించనున్న తెలంగాణ యూత్ డే పోస్టర్‌ను శనివారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఎర్ర వీరన్న ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి)

పెట్టుబడి పేరిట మోసం.. యువకుడి అరెస్ట్

బంజారాహిల్స్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మహిళా వ్యాపారవేత్త వద్ద డబ్బు తీసుకొని ఆమె సంతకాన్ని ఫోర్జరీ చేసి మోసం చేసిన యువకుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. విశాఖపట్నంకు చెందిన కాంతిదత్ తొనంగి (30) వ్యాపారి. సస్టెయిన్ కార్ట్ పేరిట ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులను అమ్మకాలు చేసే ప్లాట్‌ఫాంను నిర్వహిస్తున్నట్టు చెప్పుకునేవాడు. ఏడాదిన్నర క్రితం ఆభరణాల సంస్థ ప్రారంభోత్సవంలో మహిళా వ్యాపారి తిప్పల శ్రీజారెడ్డితో పరిచయం ఏర్పడింది. ఆమెకు కాంతిదత్ తన ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం గురించి వివరించాడు. జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 38లో తృతీయ ఫైన్‌జువెలర్స్ పేరుతో స్టోర్ ప్రారంభిస్తున్నట్టు చెప్పాడు. శ్రీజారెడ్డి జువెలరీ స్టోర్‌లో రూ.2.5 కోట్ల పెట్టుబడి పెట్టేలా ఒప్పించాడు. ఈ మేరకు నటికి డబ్బు ఇవ్వాలని రూ.1.5 కోట్లు తీసుకున్నాడు. స్టోర్ ఏర్పాటు చేసేందుకు నటీ పరిణీతి చోప్రాను పిలిపించి ఆమె కూడా పెట్టుబడి పెట్టినట్లు నమ్మించాడు. అనంతరం కాంతిదత్ శ్రీజారెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసి సంస్థ డైరెక్టర్ పదవి నుంచి ఆమె తప్పుకుంటున్నట్టు రిజిస్ట్రార్‌కు లేఖ రాసి ఆమె స్థానంలో తన తల్లి శ్రీదేవిని చేర్చుకున్నాడు. శ్రీజారెడ్డి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని కాంతిదత్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

అంబేడ్కర్ వర్సిటీలో కొనసాగుతున్న నిరసనలు



అంబేడ్కర్ వర్సిటీలో నిరసనలో పాల్గొన్న ప్రొఫెసర్లు, ఉద్యోగులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ వర్సిటీలో అంతర్జాతీయ భాషా శిక్షణ, పరిశోధన ప్రయోగశాల కేంద్రాలు అవసరమని డా.బి.ఆర్ అంబేడ్కర్ వర్సిటీ ఐక్యకార్యాచరణ సమితి (జేఏసీ) నేతలు అన్నారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయ స్థలాన్ని జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జే.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ) కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనను ఉపసంహరించుకోవాలంటూ శనివారం వర్సిటీ పరిపాలన భవనం ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులు, విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు ప్రొ.పల్లవీ కాబ్డే, కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. న్యాక్-ఏ గ్రేడ్ సాధించిన విశ్వవిద్యాలయానికి గ్రాంట్స్ కమిషన్-రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ నుంచి నిధులు పొందే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ భాషా శిక్షణ, పరిశోధన ప్రయోగశాల కేంద్రాలకు ప్రత్యేక భవనాలు నిర్మించాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో డా.మక్దూమ్ మొహియుద్దీన్, మాలోత్ బుద్ధ, జేఏసీ నేతలు డా.రవీంద్రనాథ్ సోలమన్, డా.యకేశ్ దైద, డా.ఉదయిని, డా.కిషోర్, డా.రాఘవేంద్ర, డా.అంబేడ్కర్, డా.రజిత, పాండు, షబ్బీర్ పాల్గొన్నారు.

రెట్టింపు డబ్బు ఆశ చూపి.. బంగారం దోచుకెళ్లారు

దుండిగల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మల్లంపేట గ్రామంలో నివాసం ఉంటున్న పద్మ (55) శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల దారిలో ఉన్న కర్రీ పాయింట్ వద్దకు వచ్చింది. అదే సమయంలో కొందరు వ్యక్తులు ఆటోలో వచ్చి, ఆమెతో మాటలు కలిపారు. మీ వద్ద బంగారం ఇస్తే, దానికి అదనంగా దానికి రెండింతలు డబ్బులు ఇస్తామని ఆశ చూపారు. వారిని నమ్మిన పద్మ మెడలో ఉన్న రెండు తులాల గొలుసు, చెవి కమ్మలు, అర తులం బంగారాన్ని వారికి ఇచ్చింది. వారిలో ఒకరు ఆమెకు ఒరిజినల్ డబ్బులను చూపిస్తుండగా, మరొకరు తెల్ల కాగితాలు కర్చీఫ్‌లో చుట్టి ఆమెకు ఇచ్చి మాయమయ్యారు. ఆమె కర్చీఫ్‌లోని డబ్బులు తీసిచూడగా పైన ఒరిజినల్ నోట్లు, మధ్యలో తెల్ల కాగితాలు ఉన్నాయి. దీంతో ఆమె మోసపోయినట్లు తెలుసుకొని దుండిగల్ పోలీసులకు పద్మ ఫిర్యాదు చేసింది కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు డీఐ తెలిపారు.

బంగారు గొలుసు అపహరణ

పేట్‌బషీరాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): వెన్నెలగడ్డ హనుమాన్ దేవాలయం సమీపంలో సూర్యనారాయణరాజు కుమారుడు పృధ్వీరాజ్, సీహెచ్ ఉమామహేశ్వరరావులు నవంబరు 29న రాత్రి ద్విచక్ర వాహనాన్ని పార్కు చేసి మాట్లాడుకుంటున్నారు. ఇదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి, వీరిద్దరితో గొడవపడి పృధ్వీరాజ్ మెడలో నుంచి 16 గ్రాముల బంగారు గొలుసును లాక్కెల్లారు. శనివారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు బాధితుడు పృధ్వీరాజ్ ఫిర్యాదు చేశాడు. ఈమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నృత్య ప్రదర్శనలో కళాకారులు

ఆకట్టుకున్న నృత్యకళా ప్రదర్శనలు

మోతీనగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో శనివారం ఆరు రకాల నృత్య కళా వేడుకలతో నాట్య తోరణం కార్యక్రమం ఘనంగా జరిగింది. అమిత కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో భరతనాట్యం, కూచిపూడి, మోహినీ అట్టం, కథక్, ఒడిస్సీ, ఆంధ్రనాట్యం వంటి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకే వేదికపై ఆరు రకాల ప్రముఖ నృత్య ప్రదర్శనలను తిలకించడం గొప్ప అనుభూతి అన్నారు. పద్మశ్రీ పద్మజారెడ్డి, పద్మశ్రీ ఉమామహేశ్వరి, మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్, మాజీ ఆదాయ పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ పీవీ రావు, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి టీవీ నరసింహారావు, కోటి సూర్యప్రభ, శిల్పారెడ్డి, మాదాల రవి, ఆశ్రిత తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులతో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

ఉద్యోగ విరమణ చేసిన పోలీసులకు ఘనంగా వీడ్కోలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ పోలీసు ఉద్యోగులు విధి నిర్వహణలో గడించిన అనుభవం వృథా కాకుండా సమాజ హితానికి తోడ్పడాలని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. కమిషనరేట్ పరిధిలో శనివారం పదవీ విరమణ పొందిన 12 మంది అధికారులను కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు అధికారులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులతో రిటైర్డ్ జీవితం ఆనందంగా గడపాలని కోరుకున్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు సిబ్బందిని క్రైం డీసీపీ అరవింద్‌బాబు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): డిసెంబర్ 14న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్‌పర్సన్ రేణుకయార అన్నారు. శనివారం సిటీ సివిల్‌కోర్టులోని తన చాంబర్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ లోక్‌అదాలత్‌లో మోటార్ వెహికల్ యాక్సిడెంట్, సివిల్, ఇతర కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాజీ మార్గం ద్వారా తమ కేసులను కక్షిదారులు పరిష్కారం చేసుకోవాలని జడ్జి సూచించారు.

నేడు పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మాలల సింహగర్జన సభ సందర్భంగా ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు ఉంటాయని సిటీ ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 8 గంటల వరకు పలు రహదారుల్లో దారి మళ్లింపులు ఉంటాయని, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా, పోలీసులు సూచించిన మళ్లింపుల ద్వారా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ మళ్లింపులు ఉండే ప్రాంతాలు..

పంజాగుట్ట-గ్రీన్‌ల్యాండ్స్ నుంచి బేగంపేట, సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్ వైపు వెళ్లే దారిలో అత్యధిక ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంటుంది. అలాగే టివోలీ ఎక్స్‌రోడ్ నుంచి ప్లాజా ఎక్స్‌రోడ్డు వరకు రోడ్డును క్లోజ్ చేస్తారు. చిలకలగూడ ఎక్స్‌రోడ్డు, ఆలుగడ్డ బావి ఎక్స్‌రోడ్డు, సంగీత్ ఎక్స్‌రోడ్డు, వైఎంసీఏ ఎక్స్‌రోడ్డు, ప్యాట్నీ ఎక్స్‌రోడ్డు, ఎస్‌బీహెచ్ ఎక్స్‌రోడ్డు, ప్లాజా, సీటీవో జంక్షన్, బ్రూక్ బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్ ఉపాకార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, త్రిముల్ఘెరీ ఎక్స్‌రోడ్డు, తాడ్‌బండ్ ఎక్స్‌రోడ్డు, సెంటర్ పాయింట్, డైమండ్ పాయింట్, బోయిన్‌పల్లి ఎక్స్‌రోడ్డు, రసూల్‌పురా బేగంపేట, ప్యారడైజ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని అడిషనల్ సీపీ తెలిపారు.

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నియామకాలు చేయాలి

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి అన్ని శాఖల అధికారులు నియామకాలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ .వెంకటాచారి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలలో టీజీపీఎస్సీ, గ్రూప్-4 ద్వారా నూతనంగా జిల్లాలో ఎంపికైన అభ్యర్థుల నియామకాలపై శాఖల వారీగా సమీక్షించారు. జిల్లాలో వివిధశాఖలలో గల 1059 జూనియర్ అసిస్టెంట్, ఇతర పోస్టులకు అభ్యర్థులు వివిధ పోస్టులకు ఎంపికయ్యారని, వారికి డిసెంబరు 4న సీఎం చేతులమీదుగా పెద్దపల్లి జిల్లాలో ఉద్యోగ నియామక పత్రాలు అందచేస్తామన్నారు. ఉద్యోగ నియామక పత్రాల సిద్ధంతో పాటు అభ్యర్థులకు ముందస్తు సమాచారం అందించాలన్నారు.

హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో అధికారుల తనిఖీలు

● నిబంధనలు పాటించని వారికి నోటీసులు



హోటల్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల వద్ద తనిఖీలు చేస్తున్న జీహెచ్ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారులు శనివారం హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లతో పాటు బేకరీల్లో నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రతపై తనిఖీలు నిర్వహించారు. చాదర్‌ఘాట్, మలకపేట, గాంధీనగర్ ప్రాంతాల్లో హోటళ్లు, బేకరీ, ఫాస్ట్‌సెంటర్లలో నిబంధనలు పాటించని వారికి నోటీసులు జారీచేశారు. చాదర్‌ఘాట్‌లో సవేరా హోటల్‌లో అపరిశుభ్రమైన ఫ్లోరింగ్, మలకపేటలో కోహిర్స్ అల్లం వెల్లుల్లి యూనిట్‌లో లేబుల్ లేని ప్యాకెట్లు గుర్తించారు. సలీంనగర్‌లో ఓ బేకరిలో కేకులపై వాడే పేస్ట్‌ల తయారీ తేదీలు, వినియోగ తేదీలను ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. చిక్కడపల్లి ప్రజ్ఞాభవన్ హాస్టల్‌లో అపరిశుభ్రంగా ఉన్న భోజన ప్రాంతం, అశోక్‌నగర్‌లో స్పైసీ నూడిల్ హౌస్, గాంధీనగర్‌లో మసాలాల్లో రంగులు, మహదేవ్ ఫుడ్‌కోర్టులో గడువు ముగిసిన మసాలాలు, సింథటిక్ రంగులు గుర్తించిన అధికారులు వారికి నోటీసులు జారీచేశారు. నిర్వాహకులు విధిగా నిబంధనలు పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎస్సీ వర్గీకరణకు అనుకూల చర్యలపై హర్షం

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకోవడంపై మాదిగ, ఎస్సీ ఉపకులాల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. వర్గీకరణ తీర్పును స్వాగతించిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆయా సంఘాలన్నీ కృతజ్ఞతలు తెలిపాయి. ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్, సర్వీస్ కమిషన్ మెంబర్, ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్, రెండు వైస్ చాన్స్‌లర్ పదవులు, విద్యా కమిషన్ సలహామండలి సభ్యులుగా తమ కులాల వారికి అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక కార్యదర్శి కృపాకర్ మాదిగ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తున్న అసాంఘిక శక్తులను కట్టడి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు



కల్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు

భెల్‌కాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కార్తీకోత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో భెల్ ఎల్‌ఐజీకాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. మూడు రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో శుక్రవారం రాత్రి లక్ష్మీనారాయణ కల్యాణం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. శనివారం ఉదయం మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివనామస్మరణతో వేదిక మారుమోగింది. సాయంత్రం పుష్పాలంకరణతో ఏర్పాటు చేసిన మండపంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ వేద పండితులచే మహాలింగార్చన, శివపార్వతుల కల్యాణం కనుల పండువగా జరిగింది. కల్యాణంలో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు అభిషేకాలు చేశారు.

ఆదివారం ఉదయం 7 గంటలకు అరుణ పారాయణం, 9 గంటలకు సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

రేపు జేఎన్‌టీయూలో గోల్డెన్ జూబ్లీ భవనం ప్రారంభం

● సీఎంతో ప్రారంభించేలా వర్సిటీలో ఏర్పాట్లు



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న గోల్డెన్ జూబ్లీ భవనం

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో రూ.50 కోట్లతో నిర్మించిన గోల్డెన్ జూబ్లీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు యూనివర్సిటీ ఉన్నతాధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వాస్తవానికి గత మే నెలలోనే ఈ భవనాన్ని ప్రారంభించాల్సి ఉండగా సాధారణ ఎన్నికల కోడ్, ఆపై ప్రోటోకాల్ సమస్యలు ఉత్పన్నం కావడంతో ప్రారంభోత్సవం పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. డిసెంబరు 2న బాచుపల్లిలో తెలుగు విశ్వవిద్యాలయం నూతన ప్రాంగణాన్ని ప్రారంభించేందుకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, పనిలోపనిగా జేఎన్‌టీయూలో నిర్మించిన గోల్డెన్ జూబ్లీ భవనాన్ని స్వయంగా లేదా వర్చువల్‌గా ప్రారంభించే అవకాశం ఉందని గతవారం వర్సిటీ డైరెక్టర్లతో జరిగిన సమావేశంలో ఇన్‌చార్జ్ వీసీ బుర్రా వెంకటేశం చెప్పారు.

ఇన్‌చార్జి వీసీ ఆదేశాల మేరకు భవన ప్రారంభోత్సవానికి సీఎం నేరుగా వర్సిటీకి వచ్చి ప్రారంభించినా లేదా తెలుగు యూనివర్సిటీ నుంచి వర్చువల్‌గా జేఎన్‌టీయూలోని భవనాన్ని ప్రారంభించేందుకు వీలుగా వర్సిటీ ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతోకాలంగా వాయిదా పడుతున్న గోల్డెన్ జూబ్లీ భవన ప్రారంభోత్సవానికి ఎట్టకేలకు సీఎం అంగీకరించడంతో యూనివర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

గచ్చిబౌలి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): హెచ్‌సీయూ డిపో నుంచి గుల్‌మొహర్ పార్కు కాలనీ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలను శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు శనివారం తొలగించారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేయడంతో ట్రాఫిక్‌జాంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర 40కి పైగా దుకాణాలను అధికారులను తొలగించారు. మళ్లీ ఆక్రమించి వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, టీపీఎస్ రవీందర్, జిషాన్ పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న ఈపీఎఫ్ ఉన్నతాధికారులు, ఉద్యోగులు

అవినీతి రహిత సమాజస్థాపనకు కృషి చేయాలి

భెల్‌కాలనీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అవినీతిరహిత సమాజస్థాపనకు యువత కృషి చేయాలని ప్రాంతీయ భవిష్యనిధి కమిషనర్లు విశాల్ అగర్వాల్, ఆర్.శ్రీదేవి అన్నారు. పటన్‌చెరు ఈపీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని కమ్యూనిటీ సెంటర్‌లో 73వ భవిష్యనిధి వార్షిక దినోత్సవం, హిందీ పక్వాడ స్వచ్ పక్వాడా, నిఘా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం, దేశం అభివృద్ధి చెందాలంటే అవినీతిని పూర్తిగా నిర్మూలించాలని సూచించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ రామకృష్ణ, పలు విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

శస్త్రచికిత్స విధానాలపై అవగాహన అవసరం

● స్టార్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ గోపీచంద్



సదస్సులో పాల్గొన్న డాక్టర్ గోపిచంద్ మన్నం, డాక్టర్ గుళ్లపల్లి ఎన్.రావు, డాక్టర్ సెమ్ అల్హన్

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయంగా శస్త్రచికిత్స విధానాలలో వస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన అవసరమని స్టార్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ గోపీచంద్ మన్నం పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికత గురించి చర్చించడానికి ఏర్పాటు చేసిన స్టార్ కార్డియాక్ 2024 సదస్సును స్టార్ ఆస్పత్రిలో రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హృద్రోగ సమస్యలకు శస్త్రచికిత్సలను రోబోటిక్ కార్డియాక్ సర్జరీ విధానాల్లో శిక్షణ పొందేందుకు ఈ వర్క్‌షాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ సదస్సుకు టర్కీ, కెనడా, అమెరికా నుంచి వైద్య నిపుణులు హాజరయ్యారని తెలిపారు. ఎల్వీప్రసాద్ ఐ ఆస్పత్రి స్థాపకుడు డాక్టర్ గుళ్లపల్లి ఎన్.రావు మాట్లాడుతూ.. వైద్యులందరూ తప్పనిసరిగా మూడు హెచ్‌లను గుర్తుంచుకోవాలన్నారు. వైద్యులు తమ తల(హెడ్), చేతులు (హ్యాండ్స్), మనసును(హార్ట్) జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సెమ్ అల్హన్, స్టార్ ఆస్పత్రి సీఈవో డాక్టర్ రాహుల్ మెడక్కర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కొండా విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు

విద్యార్థులకు స్కూల్ దుస్తుల పంపిణీ

చందానగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): చందానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హోప్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్ స్కూల్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువును కష్టంగా భావించకుండా ఇష్టంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చన్నారు. మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్, విజయలక్ష్మి, ప్రీతి, కృష్ణవేణి, సంజీవ్‌కుమార్, భీమన్న, నరహరి, వాణి, మారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న గురుప్రకాశ్

హెచ్‌ఐవీపై అవగాహన

చందానగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ హెచ్‌ఐవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్‌లోని శ్రీలేపాక్షి జూనియర్ కళాశాల విద్యార్థు లకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమానికి పారా మెడికల్ విశ్రాంత ఆఫీసర్ గురుప్రకాశ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలో అతి భయంకరమైన వ్యాధుల్లో హెచ్‌ఐవీ ఒకటన్నారు. ఈ వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

అంబేడ్కర్ వర్సిటీలో కొనసాగుతున్న నిరసనలు



అంబేడ్కర్ వర్సిటీలో నిరసనలో పాల్గొన్న ప్రొఫెసర్లు, ఉద్యోగులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ వర్సిటీలో అంతర్జాతీయ భాషా శిక్షణ, పరిశోధన ప్రయోగశాల కేంద్రాలు అవసరమని డా.బీ.ఆర్ అంబేడ్కర్ వర్సిటీ ఐక్యకార్యాచరణ సమితి (జేఏసీ) నేతలు అన్నారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయ స్థలాన్ని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జే.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ) కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనను ఉపసంహరించుకోవాలంటూ శనివారం వర్సిటీ పరిపాలన భవనం ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులు, విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ.. న్యాక్-ఏ గ్రేడ్ సాధించిన విశ్వవిద్యాలయానికి గ్రాంట్స్ కమిషన్-రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ నుంచి నిధులు పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డా.మక్దూమ్ మొహియుద్దీన్, మాలోత్ బుద్ధ, జేఏసీ నేతలు డా.రబీంద్రనాథ్ సోలమన్, డా.యకేశ్ దైద, ఉదయిని పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రాల పంపిణీ

హైదర్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ నెహ్రూనగర్‌కి చెందిన సాయికార్తీక్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. అతనికి మంజూరైన లక్ష రూపాయల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటికే చాలా మందికి సీఎం సహాయనిధి ద్వారా సాయం చేయడం జరిగిందని, అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణరావు, ప్రసాద్, రాజేందర్, సత్యనారాయణ, వెంకటేష్‌యాదవ్, చాట్ల రవి, మహేందర్‌రెడ్డి, కోట శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ చేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లిలో..

గచ్చిబౌలి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పేదలకు అండగా సీఎం సహాయనిధి ఉంటుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన ఆస్పత్రి బిల్లుల కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న టూటన్ దేవి రూ.60 వేలు, మునిశేఖర్ రూ.60వేలు, యాదమ్మ 52,500, శంకర్‌కు రూ.57,500 లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు జగదీశ్వర్‌గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాలనీ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

● కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

గచ్చిబౌలి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. శనివారం గచ్చిబౌలి ఖాజాగూడలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు, అధికారులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారాలపై అధికారులతో చర్చించారు. ప్రాధాన్యత క్రమంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఏఈ రషీద్, ఎలక్ట్రికల్ ఏఈ లిఖిత, రంగారెడ్డి జిల్లా అర్బన్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు అరుణ్‌గౌడ్, నాయకులు తిరుపతి, కృష్ణయాదవ్, సంజీవ, శేఖర్, దుర్గరామ్, భారతిబాయి, నిర్మల, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ పనుల పరిశీలన

హైదర్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సాయి ప్రశాంత్‌నగర్ ఫేజ్-2 కాలనీలో సొంత ఖర్చులతో నిర్మిస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను అధికారులు, కాలనీ వాసులతో కలిసి శనివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు గమనించి సొంత ఖర్చులతో డ్రైనేజీ లైన్ వేయిస్తున్నామని త్వరలోనే పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కమ్యూనిటీ హాల్ పనుల పరిశీలన

హైదర్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మాగాంధీనగర్‌లో రూ.50 లక్షల నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కాలనీలో చిన్నచిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలకు అనువుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, పాండుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, దనుంజయ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అడిక్‌మెట్ ఫ్లైఓవర్‌పై జారిపడ్డ వాహనదారులు



ఫ్లై ఓవర్‌పై స్తంభించిన ట్రాఫిక్

రాంనగర్: నల్లకుంట పీఎస్ పరిధిలోని అడిక్‌మెట్ ఫ్లై ఓవర్‌పై శనివారం సాయంత్రం ఓ వాహనం నుంచి ఆయిల్ లీక్ కావడంతో అటువైపు వెళ్తున్న ద్విచక్రవాహనదారులు జారిపడి గాయాలపాలయ్యారు. దాదాపు 20 మంది వాహనదారులు జారిపడిపోవడంతో ఫ్లై ఓవర్‌పై ట్రాఫిక్ స్తంభించిపోయింది.



బాధితులకు చెక్కులు అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

నిరుపేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

● కూన శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా మారిందని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శనివారం సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన బి.వెంకటమ్మ, ఎన్.రాధికలకుసీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 51,000, రూ.40,000వేల చెక్కులను అందజేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు శ్రీశైలంగౌడ్‌ని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, దుగ్యాల సాయిప్రసాద్, రామచంద్రరెడ్డి, ప్రవీణ్, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

బస్‌పాస్ కౌంటర్‌లో అవస్థలెన్నో!

● మూత్రశాలలు, తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ఉద్యోగులు

జీడిమెట్ల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ రైతుబజార్ ఎదురుగా నిర్వహిస్తున్న జీడిమెట్ల ఆర్టీసి డిపో బస్‌పాస్ కౌంటర్‌లో మౌలిక సదుపాయాలు లేక సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. తాగునీరు, మూత్రశాలలు లేక అవస్థలు పడుతున్నారు. బస్‌పాస్ కౌంటర్‌ను కాంట్రాక్టుకు ఇచ్చినా దీనిని నిర్వహిస్తున్న ఆర్టీసిలోని కొందరు ఉద్యోగస్తులు నెలవారీ బిల్లులు తీసుకుంటున్నారు గాని, సదుపాయాలను కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగుల అవస్థలు వర్ణనాతీతం. వేసవికాలంలో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్సు పాస్ కౌంటర్‌లో పరిశుభ్రత లోపించడంతో దుర్వాసనను భరించలేకపోతున్నారు. కౌంటర్‌కు వస్తున్న విద్యార్థులు, ప్రజలు సదుపాయాలు లేవని ప్రశ్నిస్తే ఏమీ చేయలేమని సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. ఆర్టీసి ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని కనీస సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని సిబ్బంది, ప్రజలు వేడుకుంటున్నారు.



బస్‌పాస్ కౌంటర్ లోపల పరిస్థితి



జీడిమెట్ల బస్‌పాస్ కౌంటర్ దృశ్యం

నూతన భవనం నిర్మిస్తాం

ఆర్టీసి బస్‌షెల్టర్‌ను తొలగించి పక్కనే ఉన్న స్థలంలో బస్‌షెల్టర్లు, టాయిలెట్స్, బస్‌పాస్ కౌంటర్ కోసం భవనాలు నిర్మిస్తాం. ఓ కంపెనీ యాజమాన్యం ఈ భవనాలు నిర్మించడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చింది. దాతల సాయంతో ఈ కార్యక్రమాలు చేపడతాం. ఉన్నతాధికారుల ఆదేశాలు రాగానే పనులు మొదలు పెడతాం.

- అంజనేయులు, డిపో మేనేజర్, జీడిమెట్ల



డబ్బాలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు



రోడ్డుపై ఆక్రమణలను తొలగిస్తున్న పోలీసులు

కొనసాగుతున్న ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

పేట్‌బషీరాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సుచిత్రా ప్రాంతాల్లో రెండు రోజులుగా ఫుట్‌పాత్ ఆక్రమణలను అధికారులు తొలగిస్తున్నారు. శనివారం గోదారిహోమ్స్ నుంచి భాగ్యలక్ష్మి కాలనీ మెయిన్ రోడ్డుపై ఫుట్‌ఫాత్ ఆక్రమించి, వ్యాపారం కొనసాగిస్తున్న డబ్బాలు, దుకాణాల ముందు రేకులను జీహెచ్ఎంసీ, అల్వాల్, పేట్‌బషీరాబాద్ పోలీసులు సంయుక్తంగా ఎక్సకవేటర్‌తో తొలగిస్తున్నారు. ఫుట్‌పాత్ ఆక్రమించి వ్యాపారం కొనసాగిస్తున్న వ్యాపారులకు మళ్లీ తొలగించిన ప్రాంతంలో వ్యాపారం చేయవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఫుట్‌పాత్ ఆక్రమణల స్పెషల్ డ్రైవ్‌ను ఎన్‌హెచ్-44 సర్వీస్ రోడ్లకు ఇరువైపులా కొనసాగిస్తామని, రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే తొలగిస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులతో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

ఉద్యోగ విరమణ చేసిన పోలీసులకు ఘనంగా వీడ్కోలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ పోలీసు ఉద్యోగులు విధి నిర్వహణలో గడించిన అనుభవం వృథా కాకుండా సమాజ హితానికి తోడ్పడాలని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. కమిషనరేట్ పరిధిలో శనివారం పదవీ విరమణ పొందిన 12 మంది అధికారులను కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు అధికారులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులతో రిటైర్డ్ జీవితం ఆనందంగా గడపాలని కోరుకున్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు సిబ్బందిని క్రైం డీసీపీ అరవింద్‌బాబు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): డిసెంబర్ 14న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్‌పర్సన్ రేణుక యార అన్నారు. శనివారం సిటీ సివిల్‌కోర్టులోని తన చాంబర్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ లోక్‌అదాలత్‌లో మోటార్ వెహికల్ యాక్సిడెంట్, సివిల్, ఇతర కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాజీ మార్గం ద్వారా తమ కేసులను కక్షిదారులు పరిష్కారం చేసుకోవాలని జడ్జి సూచించారు.

నేడు పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మాలల సింహగర్జన సభ సందర్భంగా ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు ఉంటాయని సిటీ ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 8 గంటల వరకు పలు రహదారుల్లో దారి మళ్లింపులు ఉంటాయని, వాహనదారులు ప్రత్నామ్నాయ మార్గాల ద్వారా, పోలీసులు సూచించిన మళ్లింపుల ద్వారా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ మళ్లింపులు ఉండే ప్రాంతాలు..

పంజాగుట్ట-గ్రీన్‌ల్యాండ్స్ నుంచి బేగంపేట, సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్ వైపు వెళ్లే దారిలో అత్యధిక ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంటుంది. అలాగే టివోలీ ఎక్స్‌రోడ్ నుంచి ప్లాజా ఎక్స్‌రోడ్డు వరకు రోడ్డును క్లోజ్ చేస్తారు. చిలకలగూడ ఎక్స్‌రోడ్డు, ఆలుగడ్డ బావి ఎక్స్‌రోడ్డు, సంగీత్ ఎక్స్‌రోడ్డు, వైఎంసీఏ ఎక్స్‌రోడ్డు, ప్యాట్నీ ఎక్స్‌రోడ్డు, ఎస్‌బీహెచ్ ఎక్స్‌రోడ్డు, ప్లాజా, సీటీవో జంక్షన్, బ్రూక్ బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్ ఉపాకార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, త్రిముల్ ఘెరీ ఎక్స్‌రోడ్డు, తాడ్‌బండ్ ఎక్స్‌రోడ్డు, సెంటర్‌పాయింట్, డైమండ్ పాయింట్, బోయిన్‌పల్లి ఎక్స్‌రోడ్డు, రసూల్‌పురా బేగంపేట, ప్యారడైజ్ ప్రాంతాల్లో మళ్లింపులుంటాయని అడిషనల్ సీపీ తెలిపారు.

మార్గదర్శకాలకు అనుగుణంగా నియామకాలు చేయాలి

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి అన్ని శాఖల అధికారులు నియామకాలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల్లో టీజీపీఎస్సీ, గ్రూప్-4 ద్వారా నూతనంగా జిల్లాలో ఎంపికైన అభ్యర్థుల నియామకాలపై శాఖలవారీగా సమీక్షించారు. జిల్లాలో వివిధశాఖల్లో 1059 జూనియర్ అసిస్టెంట్, ఇతర పోస్టులకు అభ్యర్థులు వివిధ పోస్టులకు ఎంపికయ్యారని, వారికి డిసెంబరు 4న సీఎం చేతులమీదుగా పెద్దపల్లి జిల్లాలో ఉద్యోగ నియామకపత్రాలు అందచేస్తామన్నారు. ఉద్యోగ నియామకపత్రాల సిద్ధంతోపాటు అభ్యర్థులకు ముందస్తు సమాచారమందించాలన్నారు.

హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో అధికారుల తనిఖీలు

● నిబంధనలు పాటించని వారికి నోటీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారులు శనివారం హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లతో పాటు బేకరీల్లో నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రతపై తనిఖీలు నిర్వహించారు. చాదర్‌ఘాట్, మలక్‌పేట, గాంధీనగర్ ప్రాంతాల్లో హోటళ్లు, బేకరీ, ఫాస్ట్‌సెంటర్లలో నిబంధనలు పాటించని వారికి నోటీసులు జారీచేశారు. చాదర్‌ఘాట్‌లో సవేరా హోటల్‌లో అపరిశుభ్రమైన ఫ్లోరింగ్, మలకోపేటలో కోహిర్స్ అల్లం వెల్లుల్లి యూనిట్‌లో లేబుల్ లేని ప్యాకెట్లు గుర్తించారు. సలీంనగర్‌లో ఓ బేకరిలో కేకులపై వాడే పేస్టీల తయారీ తేదీలు, వినియోగ తేదీలను ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. చిక్కడపల్లి ప్రజ్ఞాభవన్ హాస్టల్‌లో అపరిశుభ్రంగా ఉన్న భోజన ప్రాంతం, అశోక్‌నగర్‌లో స్పైసీ నూడిల్ హౌస్, గాంధీనగర్‌లో మసాలాల్లో రంగులు, మహదేవ్ ఫుడ్‌కోర్టులో గడువు ముగిసిన మసాలాలు, సింథటిక్ రంగులు గుర్తించిన అధికారులు వారికి నోటీసులు జారీచేశారు.



హోటల్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల వద్ద తనిఖీలు చేస్తున్న జీహెచ్ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారులు



నృత్య ప్రదర్శనలో కళాకారులు

ఆకట్టుకున్న నృత్యకళా ప్రదర్శనలు

మోతినగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో శనివారం ఆరు రకాల నృత్య కళా వేడుకలతో నాట్య తోరణం కార్యక్రమం ఘనంగా జరిగింది. అమ్రిత కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో భరతనాట్యం, కూచిపూడి, మోహినీ అట్టం, కథక్, ఒడిస్సీ, ఆంధ్రనాట్యం వంటి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకే వేదికపై ఆరు రకాల ప్రముఖ నృత్య ప్రదర్శనలను తిలకించడం గొప్ప అనుభూతి అన్నారు. పద్మశ్రీ పద్మజారెడ్డి, పద్మశ్రీ ఉమామహేశ్వరి, మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్, మాజీ ఆదాయ పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ పీవీ రావు, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి టీవీ నరసింహారావు, కోటి సూర్యప్రభ, శిల్పారెడ్డి, మాదాల రవి, ఆశ్రిత తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.



వేడుకలను ప్రారంభిస్తున్న అతిథులు

రేపు జేఎన్‌టీయూలో గోల్డెన్ జూబ్లీ భవనం ప్రారంభం

● సీఎంతో ప్రారంభించేలా వర్సిటీలో ఏర్పాట్లు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో రూ.50 కోట్లతో నిర్మించిన గోల్డెన్ జూబ్లీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు యూనివర్సిటీ ఉన్నతాధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వాస్తవానికి గత మే నెలలోనే ఈ భవనాన్ని ప్రారంభించాల్సి ఉండగా సాధారణ ఎన్నికల కోడ్, ఆపై ప్రోటోకాల్ సమస్యలు ఉత్పన్నం కావడంతో ప్రారంభోత్సవం పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది.

డిసెంబరు 2న బాచుపల్లిలో తెలుగు విశ్వవిద్యాలయం నూతన ప్రాంగణాన్ని ప్రారంభించేందుకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, పనిలోపనిగా జేఎన్‌టీయూలో నిర్మించిన గోల్డెన్ జూబ్లీ భవనాన్ని స్వయంగా లేదా వర్చువల్‌గా ప్రారంభించే అవకాశం ఉందని గతవారం వర్సిటీ డైరెక్టర్లతో జరిగిన సమావేశంలో ఇన్‌చార్జ్ వీసీ బుర్రా వెంకటేశం చెప్పారు. ఇన్‌చార్జి వీసీ ఆదేశాల మేరకు భవన ప్రారంభోత్సవానికి సీఎం నేరుగా వర్సిటీకి వచ్చి ప్రారంభించినా లేదా తెలుగు యూనివర్సిటీ నుంచి వర్చువల్‌గా జేఎన్‌టీయూలోని భవనాన్ని ప్రారంభించేందుకు వీలుగా వర్సిటీ ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతోకాలంగా వాయిదా పడుతున్న గోల్డెన్ జూబ్లీ భవన ప్రారంభోత్సవానికి ఎట్టకేలకు సీఎం అంగీకరించడంతో వర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

హింసను అరికట్టడానికి ప్రతిఒక్కరూ నడుం బిగించాలి

జీడిమెట్ల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ అన్నారు. హింసపై జాతీయ ప్రచారంలో భాగంగా మహిళా భద్రతా విభాగం చింతల్, గండిమైసమ్మ, జీడిమెట్ల ప్రాంతాల్లో సీడీఈడబ్ల్యూ కౌన్సిలింగ్ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు.

మహిళల హక్కులు, వారికి అవసరమైన చట్టాలు, కుటుంబ సమస్యలు, వివాహసంబంధ సమస్యలు చర్చల ద్వారా ఏవిధంగా పరిష్కరించుకోవాలో వివరించారు. గృహహింస బాధితుల కోసం సలహా కేంద్రం ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలింగ్ సెంటర్ సిబ్బంది, ఎన్‌జీఓ సంఘాలు పాల్గొన్నాయి.



సదస్సులో మాట్లాడుతున్న సీఐ గడ్డం మల్లేష్



వాల్వ్‌కు మరమ్మతుల చేసిన తర్వాత

వాల్వ్‌కు మరమ్మతులు చేసిన సిబ్బంది

పేట్‌బషీరాబాద్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): వాల్వ్ లీకేజీతో తాగునీరు వృథా అని శనివారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. జీడిమెట్ల డివిజన్‌లోని కుత్బుల్లాపూర్ గ్రామం పశువుల ఆసుపత్రి సమీపంలో ప్రధాన రహదారిపై నిత్యం మంజీరా నీరు వదిలినపుడల్లా లీకేజీతో వృథాగా పోతుంది. జలమండలి సిబ్బంది వాల్‌కు మరమ్మతులు చేశారు.



అధికారులతో సమావేశమైన మేయర్ నీలారెడ్డి, కమిషనర్ సత్యనారాయణ

విజయోత్సవాలపై అధికారులతో సమీక్ష

నిజాంపేట్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ సూచన మేరకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించే విషయంపై కమిషనర్ సాబేర్ అలీ, అధికారులతో మేయర్ నీలారెడ్డిసమావేశమయ్యారు. విజయోత్సవాలను ఘనంగా నిర్వహించే విధంగా ప్రతిఒక్కరూ తమవంతు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయలక్ష్మి, చిట్ల దివాకర్, ఎస్ఈ సత్యనారాయణ, మేనేజర్ పవన్‌కుమార్, మున్సిపాలిటీకి చెందిన వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

దుండిగల్ మున్సిపల్ మేనేజర్ పదవీ విరమణ

దుండిగల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో నాలుగు సంవత్సరాలు మేనేజర్‌గా పనిచేసిన సునంద శనివారం పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్ యాదవ్‌లు పాల్గొన్నారు. వారు బొకేలు ఇచ్చి, శాలువాలతో ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జక్కుల శ్రీనివాస్ యాదవ్, మురళీ యాదవ్, విష్ణు వర్ధన్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపయోగంగా స్వచ్ఛ టాయిలెట్స్

గాజులరామారం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజల సౌకర్యార్థం ప్రధాన కూడళ్ళు, బస్తీ మూలమలుపుల వద్ద ఏర్పాటు చేసిన స్వచ్ఛ టాయిలెట్స్ అధ్వాన్నంగా మారాయి. గాజులరామారం డివిజన్‌లోని మహదేవపురం, దేవేందన్‌నగర్, మెట్‌కానీగూడ, గాజులరామారం గ్రామంలో ఉన్న స్వచ్ఛ టాయిలెట్‌లు వాడుకలో లేకుండా పోయాయి. వాటిపై ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంక్‌లను దొంగలు ఎత్తుకెళ్లడంతో పాటు అందులో ఏర్పాటుచేసిన కుండీలు, వాష్ బేసిన్లు, నల్లాలను పగలగొట్టారు. కొన్ని రోజులు అధికారుల పర్యవేక్షణలో బాగానే ఉన్నా, ఆ తర్వాత నిరుపయోగంగా మారాయి. లక్షలు వెచ్చించి ఏర్పాటుచేసిన ఈ-టాయిలెట్స్‌ను అందుబాటులోకి తీసుకొనిరావాలని పలువురు కోరుతున్నారు.



భరత్ సింహారెడ్డిని ఆశీర్వదిస్తున్న ఆలయ అర్చకులు

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

పేట్‌బషీరాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్ గోదారి హోమ్స్‌లోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పాల్గొని, స్వామి వారికి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవాలయం కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్

జీడిమెట్ల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఎగ్జిబిషన్ శనివారం సాయంత్రం ముగిసింది. దాదాపు 120 స్టాల్స్‌లో వివిధ రకాల పరిశ్రమల ఉత్పత్తులను ప్రదర్శించారు. అదేవిధంగా డీఆర్‌కే ఇంజనీరింగ్ మెకానికల్ విద్యార్థులు ఎగ్జిబిషన్‌ను సందర్శించి పలు విషయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయికిషోర్, ఏఎల్ఎన్ రెడ్డి, ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఛైర్మన్ పీడీఎస్ఎన్ రాజు, ఇందుకూరి భాస్కర్ రాజు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ జగన్

నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

● జగద్గిరిగుట్ట కార్పొరేటర్

జీడిమెట్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కె.జగన్, సీపీఐ నాయకులు ఏసురత్నం అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ హెచ్ఎంటీ పైప్‌లైన్ రోడ్డులో దాదాపు కోటి రూపాయాల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులను శనివారం ఈఈ కిష్టప్పతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి తాను శాయశక్తులా కృషిచేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ తిరుపతి, నాయకులు మల్లేష్‌గౌడ్, పాపయ్యగౌడ్, పాపిరెడ్డి, సి.ఎస్.దాసు, సాయిబాబా, సునీల్‌రెడ్డి, నరేష్‌గుప్తా పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

షాపూర్‌నగర్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఐక్యవిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ విజయవంతంగా ముగిసిందని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలను నిరసిస్తూ యూటీఎఫ్ ఇచ్చిన బంద్‌లో భాగంగా షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలను బంద్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించి, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఒక హైపర్ కమిటీని వేసి ఇలాంటి ఘటనలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో కృషి, సంతోష్‌లు పాల్గొన్నారు.

రెట్టింపు డబ్బు ఆశ చూపి.. బంగారం దోచుకెళ్లారు

దుండిగల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మల్లంపేట గ్రామంలో బంగారం ఇస్తే రెండింతలు డబ్బు ఇస్తామని ఆశ చూపి బంగారంతో ఉడాయించిన ఘటన జరిగింది. మల్లంపేటలో నివాసం ఉంటున్న పద్మ (55) శనివారం ఉదయం 11 గంటలకు ప్రభుత్వ పాఠశాల దారిలో ఉన్న కర్రీ పాయింట్ వద్దకు వచ్చింది. అదే సమయంలో కొందరు వ్యక్తులు ఆటోలో వచ్చి, ఆమెతో మాటలు కలిపారు. మీ వద్ద బంగారం ఇస్తే, అదనంగా దానికి రెండింతలు డబ్బులు ఇస్తామని ఆశ చూపారు. వారిని నమ్మిన పద్మ మెడలో ఉన్న రెండు తులాల గొలుసు, చెవి కమ్మలు, అర తులం బంగారాన్ని వారికి ఇచ్చింది. వారిలో ఒకరు ఆమెకు ఒరిజినల్ డబ్బులను చూపిస్తుండగా, మరొకరు తెల్ల కాగితాలు కర్చీఫ్‌లో చుట్టి ఆమెకు ఇచ్చి మాయమయ్యారు. ఆమె కర్చీఫ్‌లోని డబ్బులు తీసిచూడగా పైన ఒరిజినల్ నోట్లు, మధ్యలో తెల్లకాగితాలు ఉన్నాయి. దీంతో ఆమె మోసపోయినట్లు తెలుసుకొని దుండిగల్ పోలీసులకు పద్మ ఫిర్యాదు చేసింది కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు డీఐ తెలిపారు.

బంగారు గొలుసు అపహరణ

పేట్‌బషీరాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పేట్‌బషీరాబాద్ పరిధిలో బైక్‌పై వచ్చి బంగారు గొలుసు లాక్కెళ్లిన ఘటన జరిగింది. వెన్నెలగడ్డ హనుమాన్ దేవాలయం సమీపంలో సూర్యనారాయణరాజు కుమారుడు పృధ్విరాజ్, సీహెచ్ ఉమామహేశ్వరరావులు నవంబరు 29న రాత్రి ద్విచక్ర వాహనాన్ని పార్కు చేసి మాట్లాడుకుంటున్నారు. ఇదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి, వీరిద్దరితో గొడవపడి పృధ్విరాజ్ మెడలో నుంచి 16 గ్రాముల బంగారు గొలుసును లాక్కెల్లారు. శనివారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు బాధితుడు పృధ్విరాజ్ ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అంబేడ్కర్ యూనివర్సిటీలో కొనసాగిన నిరసనలు

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ వర్సిటీలో అంతర్జాతీయ బాషా శిక్షణ, పరిశోధన ప్రయోగశాల కేంద్రాలు అవసరమని డా.బీ.ఆర్ అంబేడ్కర్ వర్సిటీ ఐక్యకార్యాచరణ సమితి (జేఏసీ) నేతలు అన్నారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయ స్థలాన్ని జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జే.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ) కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనను ఉపసంహరించుకోవాలంటూ శనివారం వర్సిటీ పరిపాలన భవనం ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులు, విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు ప్రొ.పల్లవీ కాబ్డే, కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ న్యాక్- ఏ గ్రేడ్ సాధించిన విశ్వవిద్యాలయానికి గ్రాంట్స్ కమిషన్-రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ నుంచి నిధులు పొందే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ భాషాశిక్షణ, పరిశోధన ప్రయోగశాల కేంద్రాలకు ప్రత్యేక భవనాలు నిర్మించాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో డా.మక్దూమ్ మొహియుద్దీన్, మాలోత్ బుద్ధ, జేఏసీ నేతలు డా.రబీంద్రనాథ్ సోలమన్, డా.యకేశ్ దైద, డా.ఉదయిని, డా.కిషోర్, డా.రాఘవేంద్ర, డా.అంబేడ్కర్, డా.రజిత, పాల్గొన్నారు.



అంబేడ్కర్ వర్సిటీలో నిరసనలో పాల్గొన్న ప్రొఫెసర్లు, ఉద్యోగులు

ఎస్సీ వర్గీకరణకు అనుకూల చర్యలపై హర్షం

హైదరాబాద్ సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకోవడంపై మాదిగ, ఎస్సీ ఉపకులాల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. వర్గీకరణ తీర్పును స్వాగతించిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆయా సంఘాలన్నీ కృతజ్ఞతలు తెలిపాయి. ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్, సర్వీస్ కమిషన్ మెంబర్, ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్, రెండు వైస్ చాన్స్‌లర్ పదవులు, విద్యాకమిషన్ సలహామండలి సభ్యులుగా తమ కులాల వారికి అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక కార్యదర్శి కృపాకర్ మాదిగ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తున్న అసాంఘిక శక్తులను కట్టడి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.